# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం ఆరు నెలలు పొడిగించినందుకు ధన్యవాదాలు...

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం: హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం...



**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 14:** బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గారు మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు ముందుగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారికి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క గారికి,జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు, రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు.

# ప్రమాద బాధితుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),ఫిబ్రవరి14:** కుంభమేళకు తరలి వెళ్లిన నాచారం డివిజన్ కు చెందిన బాధితులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై మృతి చెందిన బాధిత కుటుంబాలను మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎయిర్పోర్టు నుండి నేరుగా నాచారం కు చేరుకొని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని నింపి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఈటల రాజేందర్.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఏనుగుల సుదర్శన్ రెడ్డి,వై.సత్యనారాయణ, రాగిరి మోహన్ రెడ్డి,మల్లెల నర్సింగ్ రావు,మర్రి మోహన్ రెడ్డి,రవి నాయక్,రవీందర్ రెడ్డి,అనిత పద్మారెడ్డి,ప్రకాష్,నాచారం డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్,గోపాల్ గౌడ్,అభిషేక్ గౌడ్, అంజి,వరలక్ష్మి,బాలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాజ్ జయంతి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

● 19న జరిగే మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై బంజారా నేతలతో సమావేశం ● సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ● బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు ● 19న నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో జయంతి ఉత్సవాలు.. ● మన ఇంటి పండుగలా భావించి బంజారాలు, గిరిజనులు తరలి రావాలి



**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 14:** బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఘనంగా నిర్వహించుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై నియోజకవర్గ పరిధిలోని 7మండలాల గిరిజన, బంజారా నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15నుండి 21వరకు అధికారికంగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం జఫర్ గడ్ రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఉదయం 11:00గంటలకు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలను అత్యంత వైభవంగా, బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో రూ. 2 కోట్ల తో బంజారా భవన్ నిర్మాణ పనులు కొనసాగితున్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని చాలా తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని, నియోజకవర్గ పరిధిలోని అన్ని తండలలో రూ. 50కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఇంకా చేపట్టాల్సిన రోడ్ల ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపించినట్లు, తండలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తండల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజక వర్గంలోని బంజారా, గిరిజన సోదరులు ఈ నెల 19న జరిగే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను మన ఇంటి పండుగలా భావించి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని బంజారా ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిపై దాడి... న్యాయ వ్యవస్థను అవమానించినట్టే

● న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి చేటు

● న్యాయవాదులు,న్యాయమూర్తుల దాడులు పై ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్లు

● కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేదన



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి14:** న్యాయమూర్తి పై దాడి న్యాయ వ్యవస్థను అవమానించినట్టే అని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేద వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.....రాష్ట్రంలో,దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదులు,న్యాయమూర్తుల పై దాడులు జరగడం బాధాకరమని అన్నారు.ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని అన్నారు.ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కోరారు.న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని పేర్కొన్నారు. సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని అన్నారు.లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా చూడాలన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే.రాజేందర్,సేనియర్,జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్,బెజ్జంకి శ్రీకాంత్, పెంచాల ప్రభాకర్ రావు,సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్,రమేష్,శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించిన తెలంగాణ బీసీ మహాసభ నాయకుల బృందం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి14:** తెలంగాణ బీసీ మహాసభ నాయకుల నేతృత్వంలో, పుల్వామా దాడిలో అమరులైన సైనికులకు నివాళులర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, జిల్లా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్, జిల్లా కార్యదర్శి మాధవాచారి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, బీసీ మహాసభ కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ జెట్టి, ఏవీఎం కార్తీక్ వర్మ పాల్గొన్నారు.నాయకులు మరియు సభ్యులు, దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీర సైనికులకు గౌరవం తెలిపారు. వారి త్యాగాన్ని స్మరించుకుని, వారి కుటుంబాలకు సహానుభూతి తెలిపారు. దేశ సార్వభౌమత్వం మరియు సురక్షిత కోసం పోరాడుతున్న సైనికులకు మద్దతు తెలిపారు. దేశ రక్షణ కోసం అన్ని రంగాల్లో ఐక్యత మరియు సహకారం అవసరమని భావించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక మరియు దేశభక్తి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రతిపాదించారు. దేశ సమగ్రత మరియు సురక్షిత కోసం ప్రజలలో అవగాహన పెంచడం మరియు సైనికులకు మద్దతు తెలిపేందుకు కట్టుబడి ఉన్నారు.

# చల్లూరు ఇసుక యార్డులో ప్రత్యేక బృందం తనిఖీ



**తొలి అక్షరం/కరీంనగర్, ఫిబ్రవరి 14:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు లోని ఇసుక స్టాక్ యార్డ్, రీచ్ పాయింట్ వద్ద ప్రత్యేక బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. రెవిన్యూ, మైన్స్, పోలీస్, రవాణా శాఖ అధికారుల బృందం ఇసుక స్టాక్ యార్డులోని నిల్వలను పరిశీలించింది. రాయల్టీ ఇన్ స్పెక్టర్ నమోదు చేసిన ఇసుక రవాణా వివరాల రిజిస్టర్లు తనిఖీ చేసింది.ఈ సందర్భంగా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. చల్లూరు రోడ్డులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, పోలీస్, రెవెన్యూ, మైన్స్, రవాణా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బృందం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వరరావు, వీణవంక పోలీస్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, రెవిన్యూ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించండి: ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్



**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 14:** ఈస్ట్ జోన్ పరిధిలో నేరాలను నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ సూచించారు. ఈస్ట్ జోన్ కు చెందిన పోలీస్ అధికారులతో శుక్రవారం డీసీపీ నేర సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా పెండింగ్ కేసులను పరిష్కరించడంలో అధికారులు చొరవ తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డీసీపీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# డంప్ యార్డు బాధితులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మద్దతు



**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 14 :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో ప్రభుత్వం తలపెట్టిన డంప్ యార్డు నార్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా మాజి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ డంప్ యార్డు బాధితులకు అండగా ఉంటామని, వారితో కలసి డంప్ యార్డు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి నిరసన తెలియచేశారు.

# ఖేడ్‌లో ఘనంగా సంత్ సేవాళాల్ జయంతి వేడుకలు

**- ఆకట్టుకున్న గిరిజనుల నృత్యాలు**

**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 14 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోసంత్ సేవాలాల్ 286 వ జయంతినిని పురస్కరించుకొని మా ఫంక్షన్ హాల్ నుండి రాజీవ్ చౌక్ మీదుగా సంత్ సేవాలల్ విగ్రహం వరకు ర్యాలీ తీస్తూ, గిరిజన ప్రజలు మహిళలు యువకులు నృత్యాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ ఊరేగింపు ర్యాలి కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ ఆద్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

# రేపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పిటిఎమ్ నిర్వహించాలి

**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**

**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 14 :** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం (పి టి ఎమ్) పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లితండ్రులతో విద్యార్థి యొక్క హాజరు శాతాన్ని గురించి,రాబోయే పదవ తరగతి పరీక్షల గురించి చర్చించి ,సమావేశానికి సంబంధించిన నివేదికలను జిల్లా విద్యాధికారి కార్యాలయానికి పంపాలని సూచించారు.



